# నేడు అంతర్ కళాశాలల ముగింపు పోటీలు

సాగర్‌నగర్: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ) కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న విశాఖ పరిధి అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. క్రీడాకారులను జీవీపీ విద్యా సంస్థల పరిపాలన విభాగాధికారి డి. గిరిధర్, ప్రొఫెసర్ బోస్ పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో గాయత్రీ డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించిందని వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్, లెఫ్టినెంట్ ఆర్. బి. అనంతరావు పేర్కొన్నారు. శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు సభ్యులు రెండో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించారన్నారు. ముగింపు పోటీలు సోమవారం జరగనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

